1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 238 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 28 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 238 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 28 July 2025 PAGES : 8 PRICE : 3/-

# కర్మభూమిలో ఎదగండి... జన్మభూమి కోసం నిలవండి

## సింగపూర్ లో తెలుగువారికి చంద్రబాబు పిలుపు



- సింగపూర్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- తెలుగు దయాస్పోరాతో భారీ కార్యక్రమం
- పెద్ద ఎత్తున హాజరైన తెలుగువారు
- ఉత్సాహంగా ప్రసంగించిన చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)

విదేశాల్లో స్థిరపడి... సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పొరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్ ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం -మిగతా 2లో

## ఆపండి.. మళ్లీ ట్రంప్ రంగంలోకి సీజ్‌ఫైర్ చర్చలకు అంగీకరించిన థాయ్-కంబోడియా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 27)

థాయ్‌ల్యాండ్-కంబోడియా నేతలు కాల్పుల విరమణపై చర్చలకు తక్షణమే అంగీకరించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇప్పటి వరకు ఇక్కడ జరిగిన ఘర్షణల్లో 33 మంది మరణించగా 1,30,000 నిర్వాసితులు అయ్యారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు స్కాట్లాండ్ పర్యటనలో ఉన్నారు. థాయ్-కంబోడియా విషయాన్ని ఆయన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. తాను కంబోడియా ప్రధాని హున్‌మానెట్, థాయ్ ప్రధాని ఫుమ్తోమ్ వెచియాచైతో వేర్వేరుగా మాట్లాడినట్లు చెప్పారు. వారు యుద్ధం కొనసాగిస్తే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు దెబ్బతింటాయని హెచ్చరించినట్లు తెలిపారు."ఇరు వర్గాలు తక్షణమే కాల్పుల విరమణ.. శాంతి కోసం -మిగతా 2లో



## కృష్ణా జలాలు తిరుమలకు తరలించి భక్తుల దాహార్తి తీరుస్తాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)

మంత్రి నిమ్మల రామానాయుడు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన వెళ్లి స్వామివారి దర్శనం చేసుకున్నారు. రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల ఆధ్యాత్మికత, పవిత్రతను కాపాడేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు."అమరావతి, పోలవరం ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి కావాలని, యువతకు లక్షలాది ఉద్యోగాలు రావాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని గోవిందుడిని వేడుకున్నాను. ఆయన ఆశీస్సులతో గతేడాది రాయలసీమలో రిజర్వాయర్లన్నీ నిండి, ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు. 25 ఏళ్ల చరిత్రలో మెదటిసారి జులైలో శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు విడుదల చేశాం. హంద్రీ-నీవా ద్వారా 3850 క్యూసెక్కుల కృష్ణా జలాలను అడివిపల్లి రిజర్వాయర్ నింపి, నీవా కాలువ ద్వారా భవిష్యత్తులో -మిగతా 2లో



## అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో అక్రమాలు.. బాధ్యులపై చర్యలకు మంత్రి ఆదేశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)

అనకాపల్లిలోని ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రిలో 2020లో జరిగిన అక్రమాలకు సంబంధించి 22 మంది డాక్టర్లు, నర్సులపై విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఆ ఏడాది ఫిబ్రవరిలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టగా అవినీతి బయటపడింది. ఆ కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న మంత్రి సత్యకుమార్.. చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రిలో ఇన్ పేషంట్లపై తప్పుడు లెక్కలు, మందుల వినియోగాన్ని సరిగా చూపించకపోవడం, అవినీతి, పాలనా వైఫల్యాలు, పర్యవేక్షణ లోపాలు ఉన్నట్లు ఏసీబీ తమ నివేదికలో పేర్కొంది. దీంతో డీసీహెచ్‌ఎస్‌తోపాటు మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై తక్షణమే విచారణ చేపట్టాలని, ఏసీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.




## ధన్‌ఖడ్ రాజీనామా.. ఏం జరిగిందో ఆయనే చెప్పాలి - ఖర్గే



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 27)

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు గల కారణాలపై తన వద్ద ఎటువంటి సమాచారం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి పేర్కొన్నారు. ఆయన ఎప్పుడూ ప్రభుత్వ పక్షమే ఉండేవారని, అనేక సమస్యలను లేవనెత్తినప్పుడల్లా ప్రతిపక్షాలను అనుమతించలేదన్నారు. కర్ణాటకలోని విజయపురలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆయనకు, ప్రధాని మోదీకి మధ్య ఏం జరిగిందనే విషయాన్ని ధన్‌ఖడ్ చెప్పాలని అన్నారు.

రైతులకు మద్దతుగా ధన్‌ఖడ్ మాట్లాడినందుకే తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందా? అని అడిగిన ప్రశ్నకు మల్లికార్జున ఖర్గే బదులిస్తూ.. "రాజ్యసభలో రైతులు, పేదలు, అంతర్జాతీయ విషయాలు లేదా విదేశాంగ విధానం తదితర అంశాలను మేం లేవనెత్తినప్పుడు మాట్లాడేందుకు మాకు ఎప్పుడూ అవకాశం ఇవ్వలేదు. ఉప రాష్ట్రపతి రాజీనామాకు సంబంధించి విషయాలేవీ నాకు తెలియవు. ధన్‌ఖడ్ ఎప్పుడూ ప్రభుత్వ పక్షమే. అది ఆయనకు-మోదీకి మధ్య వ్యవహారం. దానిపై మాకు ఎటువంటి సమాచారం లేదు. ఏం జరిగిందో ఆయనే చెప్పాలి" అని అన్నారు.

కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడిని మారుస్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ఆ విషయాలన్నీ తర్వాత మాట్లాడుతానని.. ఇప్పుడు చెప్పలేనన్నారు. ప్రస్తుతం -మిగతా 2లో

## బీసీ హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? వైకాపాకు మంత్రి సవిత సవాల్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో సమస్యలంటూ సాక్షి పత్రికలో రాసిన వార్తలపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పందించారు. ఐదేళ్లలో జగన్ చేసిన తప్పులు కప్పి పుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లలో సమస్యలున్నాయని మూడు రోజులుగా ఆ పత్రికలో అడ్డగోలుగా రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల అభివృద్ధిని జగన్ విస్మరించి నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో తాము బీసీ హాస్టళ్లను అభివృద్ధి చేశామన్నారు.

"గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న పనులను, సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించింది. కొన్ని చోట్ల ఎమ్మెల్యేలే సొంత నిధులతో హాస్టళ్లను అభివృద్ధి చేశారు. వైకాపా హయాంలో పెండింగ్‌లో పెట్టిన డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు, మరమ్మతుల బిల్లులు చెల్లించాం. పిల్లలకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశాం. ఐదేళ్లపాటు బీసీ హాస్టళ్లను గాలికొదిలేసిన జగన్‌కు.. అధికారం కోల్పోగానే అవి గుర్తుకొచ్చాయా? హాస్టళ్లలో అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో చర్చించేందుకు సిద్ధం. వైకాపా నేతలు, జగన్‌కు నీతి, నిజాయతీ ఉంటే అభివృద్ధిపై చర్చించేందుకు ముందుకు రావాలి"అని మంత్రి సవిత సవాల్ విసిరారు.



## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వారికి ఉరిశిక్ష వేయాలి: గోరంట్ల బుచ్చయ్యచౌదరి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు జరిగిన లావాదేవీలన్నీ బయటపడుతున్నాయని తెదేపా సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. జే బ్రాండ్ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వారికి ఉరిశిక్ష వేయాలని కోరారు. రాజమహేంద్రవరంలో మీడియాతో ఆయన మాట్లాడారు."వైకాపా నాయకులారా ఖబడ్దార్.. మీరు ఆట మొదలు పెట్టారు.. మేం ముగిస్తాం. ఎంపీ మిథున్‌రెడ్డికి రేషన్ బియ్యం అక్రమాలతోనూ లింకులు ఉన్నాయి. కేసీఆర్, జగన్ తోడుదొంగల్లా ప్రాంతీయ విభేదాలను రెచ్చగొడుతున్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎందుకు అడ్డుకోలేదు?"అని బుచ్చయ్య చౌదరి ప్రశ్నించారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసమే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారన్నారు.

## భారత్‌లో సింగపూర్ పెట్టుబడులకు ఏపీ గేట్‌వేగా ఉంటుంది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)

సింగపూర్‌తో రాజధాని అమరావతి నిర్మాణ భాగస్వామ్యం విషయంలో అలా జరిగి ఉండకూడదని తన పర్యటనలో కొన్ని రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నం చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు . భారత హైకమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేకు స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీలు, పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం వివరించారు. సింగపూర్‌లోని భారత హైకమిషనర్ అంబులేతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. మంత్రులు లోకేశ్, పి.నారాయణ, టీజీ భరత్‌తో పాటు ఉన్నతాధికారులు భేటీలో పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు ఏపీలో ఇప్పటికే పట్టాలెక్కాయని తెలిపారు. ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందన్న చంద్రబాబు.. డిఫెన్స్, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ సంస్థలకు రాయలసీమ ప్రాంతంలో అనువైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఇండియాకు సింగపూర్ నుంచి పెట్టుబడులు రావాలని, వాటికి ఏపీ గేట్ వేగా ఉంటుందని స్పష్టంచేశారు. సింగపూర్‌లో 83 శాతం పబ్లిక్ హౌసింగ్ అని హైకమిషనర్ వివరించారు. -మిగతా 2లో

# జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాంకు ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 27)
స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో భారత రత్న మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి సంధర్భంగా అయన కు ఘన నివాళి అర్పించారు. కళాశాల నందలి అబ్దుల్ కలాం భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య లు డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. విద్యాసంస్థల టెక్నికల్ అడ్వైజర్, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కార్యదర్శి ఆదిమూలపు విశాల్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు తమ సందేశం లో భారత అణు వైజ్ఞానిక రంగాన్ని, క్షిపణుల పరిజ్ఞానాన్ని ఖండాంతరాలకు చాటిచెప్పిన మిస్సైల్ మ్యాన్, భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం అని, ఆ మహానీయుని అడుగు జాడలలో నడవడానికి పునరంకితం అవ్వాలని పిలుపు నిచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్‌సీసీ పీవో సురేష్ కుమార్, ఎన్‌సీసీ ఏఎన్‌వో కల్నల్ అనిల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్షర సాహితీ ఆధ్వర్యంలో కవితల పోటీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)
ఆత్మశక్తికి అసాధ్యమే లేదు" అనే అంశం పై వచన కవితల పోటీని నిర్వహిస్తున్నట్లు అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి వెల్లడించారు. పోటీకి వచ్చిన కవితల నుండి ఒక అత్యుత్తమ కవితను ఎంపిక చేసి నగదు బహుమతిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. కవులు తమ కవితలను 2025 జూలై 31 లోగా 9948409528 నంబర్‌కు పంపాలని కోరారు.

# ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పోతినేని



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)
సంతనూతలపాడు మార్కెట్ యార్డ్‌లో ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, డైరెక్టర్‌ల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్) పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లవరపు సుబ్బారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 27)



మండల కేంద్రమైన ఉలవపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఏఎంసీ డైరెక్టర్ మల్లవరపు సుబ్బారెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దివి. శివరాం ఆదివారం ఉదయం ఉలవపాడులోని వారి స్వగృహాన్ని సందర్శించి సుబ్బారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. దివి. శివరాం హయాంలోనే వారి కుటుంబంలో సుబ్బారెడ్డికి ఏఎంసి డైరెక్టర్ పదవి, వారి భార్యకు జడ్పిటిసి పదవులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గార్ల మల్లికార్జునరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ బాజీ, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కర్మభూమిలో ఎదగండి... జన్మభూమి కోసం నిలవండి

తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాలను మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిరపడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి గట్టిగా తెలుగులో మాట్లాడితే, అక్కడున్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే పోగయ్యే పరిస్థితి వచ్చేసింది.

ప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. సత్య నాదెళ్ల లాంటి వాళ్లు మైక్రోసాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అందిస్తూ... మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్ లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు. తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో.. ఆ దేశం వారికి కర్మభూమి... అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పని చేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళ్లు మరువకూడదు. భారతదేశం... ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పనిచేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు... ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం... పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలుస్తాను" అని సీఎం చెప్పారు.

# ఆపండీ.. మళ్లీ ట్రంప్ రంగంలోకి సీజ్‌ఫైర్ చర్చలకు అంగీకరించిన థాయ్-కంబోడియా

ఎదురు చూస్తున్నాయి" అని ట్రంప్ ట్రూత్‌లో రాశారు. ఇరు దేశాలు అమెరికాతో వాణిజ్య చర్చలు జరపడానికి ఆత్రంగా ఉన్నాయని చెప్పారు. ఆ రెండు దేశాలకు సుదీర్ఘమైన సాంస్కృతిక, చారిత్రక నేపథ్యం ఉందని చెప్పారు. థాయ్ ప్రధాని పుమ్మెమ్ స్పందిస్తూ.. కంబోడియా చిత్తశుద్ధితో ఉంటే.. తాము కూడా చర్చలకు సిద్ధమని వెల్లడించారు. ఈ విషయాన్ని ఆమె ఫేస్‌బుక్ పోస్టులో పేర్కొన్నారు.

ఏమిటీ థాయ్-కంబోడియా వివాదం

రెండు ఆగ్నేయాసియా దేశాలు ఇటీవల కాలంలో ఇంత తీవ్రంగా తలపడటం ఇదే తొలిసారి. ఇరు దేశాల సరిహద్దుల్లో పలు చోట్ల తీవ్ర స్థాయిలో పోరాటం జరుగుతోంది. శనివారం థాయ్‌ల్యాండ్ వైపు ఏడుగురు సైనికులు, 13 మంది పౌరులు చనిపోయారు.. కంబోడియా వైపు ఐదుగురు సైనికులు, ఎనిమిది పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

మరోవైపు నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరును పలువురు నామినేట్ చేసిన సంగతి తెలిసిందే. అమెరికా కూడా అధికారికంగా నామినేషన్ పంపింది. ఇప్పటికే పలు యుద్ధాలను తాను ఆపినట్లు ప్రకటించుకొన్నారు. తాజాగా ఇప్పుడు ఆ జాబితాలోకి థాయ్‌ల్యాండ్ - కంబోడియా ఘర్షణ కూడా చేరింది.

# కృష్ణా జలాలు తిరుమలకు తరలించి భక్తుల దాహార్తి తీరుస్తాం

తిరుపతికి తాగు, పారిశ్రామిక అవసరాలకు నీటిని అందిస్తాం. రాబోయే రోజుల్లో బాలాజీ రిజర్వాయర్ ద్వారా తిరుమలకు కృష్ణా జలాలు తెస్తాం.. భక్తుల దాహార్తిని తీరుస్తాం. 2047 నాటికి తెలుగు జాతి ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా ఉండాలి" అని నిమ్మల రామానాయుడు అన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఏపీ సీఎస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, డైరీ, క్యాలెండర్‌ను ఈవో జె.శ్యామలరావు అందజేశారు.

# ధన్‌ఖడ్ రాజీనామా.. ఏం జరిగిందో ఆయనే చెప్పాలి - ఖర్గే

ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కేపీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే, రెండు కీలక పదవులు ఆయన చేతిలోనే ఉన్న నేపథ్యంలో.. త్వరలోనే ఆయన స్థానంలో కొత్తవారిని నియమించనున్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్‌లో ఊహాగానాలు మొదలయ్యాయి.

మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి జులై 21న సాయంత్రం రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య ప్రకటన దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతో వైదొలగుతున్నట్లు పేర్కొన్నప్పటికీ విపక్ష పార్టీలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

# భారత్‌లో సింగపూర్ పెట్టుబడులకు ఏపీ గేట్‌వేగా ఉంటుంది

ఏపీలో చేపడుతున్న ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవసరమైన సహకారన్ని అందించాలని కోరారు. విద్యా రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, తమ ఆలోచనలను మంత్రి లోకేశ్ వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి వివరించారు. ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇండియాతో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ అంబులే తెలిపారు. భారత్‌లో ప్రత్యేకించి ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ వెల్లడించారు. సింగపూర్ ప్రభుత్వంలో, స్థానిక పారిశ్రామిక వర్గాల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని హైకమిషనర్ వ్యాఖ్యానించారు.

# మల్లవరపు సుబ్బారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 27)
మండల కేంద్రమైన ఉలవపాడు తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఏఎంసీ డైరెక్టర్ మల్లవరపు సుబ్బారెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ఉలవపాడు లోని వారి స్వగృహంలో సుబ్బారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంటూరి నాగేశ్వరరావు గారు సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు అమ్మనబ్రోలు రమేష్, తొట్టెంపూడి మాల్యాద్రి బడితల శివప్రసాద్, మల్లవరపు కోటిరెడ్డి, జాజల రవి, మిరియం మల్లికార్జున, రావినూతల రమేష్ కందగడ్ల బ్రహ్మయ్య, గురవయ్య, ప్రభాకర్, నాయుడు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# విజయవాడలో సాహిత్యకళా ఉత్సవం కవిత్వానికి అర్థవంతమైన వేదిక








(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జులై 27)
ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో అమరావతి ఆర్ట్ ఫౌండేషన్ సమర్పణలో విజయవాడలో ఆదివారం ఒక శుభ్రమైన సాహిత్య మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం సాహిత్యాభిమానులకు, కళా ప్రేమికులకు అద్భుతమైన అనుభూతిని కలిగించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులు పాల్గొన్నారు. వారు తమ ఆత్మస్ఫూర్తితో రాసిన కవితలను వేదికపై పాఠిస్తూ శ్రోతలను భావోద్వేగానికి గురిచేశారు. కవిత్వం ద్వారా వ్యక్తమయ్యే భావాలు, జీవన అనుభూతులు, సమకాలీన సంఘటనలపై వారి రచనలు అందరికీ చర్చనీయాంశంగా మారాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమరావతి ఫౌండేషన్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి సాహిత్యానికి తన మద్దతును ప్రకటిస్తూ పలువురు కవుల రచించిన కవితా పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని కవులు తమ జీవితానుభవాలను పంచుకునే అవకాశంగా మలుచుకున్నారు. ఈ సాహిత్య కార్యక్రమాన్ని ప్రఖ్యాత సాహితీవేత్త పొట్లూరి హరికృష్ణ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. వారి మార్గదర్శకత్వం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# కూటమి ప్రభుత్వం చేసే మంచి ప్రజలకు తెలియాలి

- పథకాల అమలుకు కార్యకర్తలే వారధి కావాలి
- సీఎం చంద్రబాబు పెట్టిన పీ4 లో అందరూ భాగస్వాములు కావాలి
- ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో 20 ఏళ్లు వెనకపడ్డాం
- రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 27)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసే మంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలియజేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని జె.పంగలూరు మండలం, చందలూరు గ్రామంలో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనలో సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. చందలూరు గ్రామంలో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ కళా వేదికను ప్రారంభించారు. పది మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... పేదల సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. కిలో రెండు రూపాయిల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు వంటి వాటిని దేశంలోని ఎన్నో రాష్ట్రాలు ఇప్పటికీ అమలు చేస్తున్నాయని కొనియాడారు. చందలూరు గ్రామంలో రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, చందలూరు - గంగవరం బీటీ రోడ్డుకు రూ. 2 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. అదే విధంగా పీటీఎం సమావేశం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైనింగ్ హాల్ (తరువాయి 4లో...)





# బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

కందుల వసంత లక్ష్మి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 27)**

బధితులకు ఎళ్ళప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి అన్నారు. నియోజకవర్గంలో గతంలో హాస్పిటళ్లలో చికిత్సలు అందుకుని సిఎం సహాయనిధి కావాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కోరడంతో ఆయన ముఖ్యమంత్రి కార్యాలయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెప్పించారు. ఆ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతలక్ష్మి స్వయంగా వారి ఇళ్ళకు వెళ్లి మరీ చెక్కులను అందజేశారు. చెక్కులను అందుకున్న వారిలో చల్లా శ్రీనివాసులు (మేకల వారి పల్లి)కి రూ.1,03,079, పొదిలి మండలంలో పులి బాల నాగిరెడ్డి (అన్నవరం) రూ.40,000లు, షేక్ ఇమ్రాన్ భాష (ఏలూరు) రూ.60,227లు, రాయపాటి రాజేంద్రకుమార్ (ఉప్పలపాడు) రూ.1,20,000, ఉలవ నరసింహారావు (ఉప్పలపాడు) రూ.55,300లు వెరసి మొత్తం రూ.3,78,606లు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, దోర్నాల అంజిరెడ్డి, సోమయ్య, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఏలూరు సొసైటీ అధ్యక్షులు ఉలవా గోపి, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, శివాలయం కమిటీ ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తానికొండ వెంకట్రావు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యత

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి
డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 27)**

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుంచి చేస్తున్న సహాయమే దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. ఆదివారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో 83 మంది లబ్ధిదారులకు రూ.59,25,059 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఆరు ఎల్.ఓ.సి.ల రూపంలో రూ.12,25,000 ఆర్థిక ప్రయోజనం కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించడం తమ ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉన్నప్పటికీ వైద్యం కోసం ఖర్చు చేసుకున్న ప్రజలకు సహాయం చేయటానికి ఎల్లవేళలా ముందు ఉంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో రూ.4.4 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 400 కోట్ల రూపాయలను ఈ విధంగా ప్రభుత్వం సహాయం చేసిందన్నారు. మరోవైపు వైద్య రంగాన్ని బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి చెప్పారు. ప్రభుత్వాసుపత్రులలో సిబ్బందిని నియమించి సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. (తరువాయి 4లో...)

# ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో బ్యాగుల దొంగ అరెస్ట్

రూ.2.50 లక్షల విలువ చేసే ల్యాప్‌టాప్‌లు, ఇతర వస్తువులు స్వాధీనం

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వన్‌టౌన్ సిఐ నాగరాజు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)**

ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులపై కన్నేసి వారి బ్యాగులను చాకచక్యంగా దొంగిలిస్తున్న వీసా రమేష్ బాబును ఒన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఒన్ టౌన్ సిఐ నాగరాజు తెలిపారు. ఆదివారం ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. గత రెండేళ్లుగా ఇదే తరహాలో నాటకీయంగా ప్రయాణికుడిలా నటిస్తూ ఖాళీ బ్యాగుతో బస్సులో ఎక్కి, మిగిలిన ప్రయాణికుల బ్యాగులను దొంగిలిస్తూ వస్తున్నాడు. తాజాగా ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం సమయంలో విజయవాడ నుండి తిరుపతికి వెళ్తున్న బస్సులో ప్రయాణిస్తున్న సుధాకర్ అనే వ్యక్తి ఒంగోలు బస్టాండ్‌లో బస్సు ఆగిన సమయంలో నీటి కోసం దిగిన సందర్భంలో అతని బ్యాగ్‌ను వీసా రమేష్ బాబు అపహరించాడు. సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వన్‌టౌన్ పోలీసులు బస్టాండ్‌లో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి ఆదివారం ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ వద్ద అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన అనంతరం దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడి వద్ద నుండి పాత నేరాలకు సంబంధించినగా దొంగిలించబడిన 10 ల్యాప్‌టాప్‌లు, రూ.1000 నగదును స్వాధీనం చేసుకున్నారు. మొత్తం చోరీ సొత్తు విలువ సుమారు రూ.2.50 లక్షలు అంచనా వేసినట్లు తెలిపారు.

**స్వాధీనం చేసిన ల్యాప్‌టాప్‌లు వివరాలు:**

డెల్ ఇంటెల్ కోర్ ఐ5 7వ తరం, లెనోవో ఇంటెల్ కోర్ ఐ3, లెనోవో థింక్‌ప్యాడ్ ఐ5 వి ప్రో, డెల్ లాటిట్యూడ్ 7490, హెచ్‌పీ విండోస్ 8, అవిటా ఐ5, హెచ్‌పీ ఎలైట్ బుక్, సోనీ వైలెట్ కలర్, డెల్ గోల్డ్ కలర్, హెచ్‌పీ బ్లాక్ కలర్. ఈ దొంగను పట్టుకునేందుకు ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఎస్ఐ సువర్ణ, ఏఎస్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుళ్లు సాయి, విజయ్, కానిస్టేబుల్ అనిల్‌లు సాంకేతిక పరిజ్ఞానంతో సన్నద్ధమైన బృందంగా కృషి చేశారు. వారిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందించారు. ఇక పై ఇలాంటి దొంగతనాలు జరగకుండా బస్టాండ్ పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని పోలీసులు తెలిపారు. ప్రయాణికులు తమ విలువైన వస్తువుల పై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. (తరువాయి 4లో...)

## ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యత





గుండెపోటు వచ్చిన వెంటనే స్టెమీ ద్వారా మారుమూల ప్రాంతాల్లోనూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయమే దీనికి నిదర్శనమని అన్నారు.

**పొగాకు రైతులతో చర్చలు**

స్థానికంగా ఉన్న పలువురు పొగాకు రైతులు కూడా ఈ సందర్భంగా మంత్రిని కలిశారు. పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధరకు పొగాకు కొనుగోలు చేసేలా చూడాలని వారు కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ రైతులెవరికీ నష్టం రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో బ్యాగుల దొంగ అరెస్ట్



# కూటమి ప్రభుత్వం చేసే మంచి ప్రజలకు తెలియాలి











నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేశామని పేర్కొన్నారు. కూటమి పాలన ఏర్పడిన 15 నెలల కాలంలో సంక్షేమ పథకాలు అర్హులకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసు కోవడమే సుపరిపాలన తొలి అడుగు ముఖ్య ఉద్దేశమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. పెన్షన్, తల్లికి వందనం, దీపం గ్యాస్ పథకం వంటివి అర్హులందరికీ అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది చూడాలన్నారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా గ్రామ పెద్దలతో పాటు కూటమి నేతలు కూడా బాధ్యత తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రధాని మోదీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. టీడీపీ కార్యకర్తలందరూ వారధిలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పథకాలు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రి లోకేష్ విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. కుటుంబంలోని చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ తల్లికి వందనం ద్వారా రూ.13000 వేలు జమ చేశారని తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా బ్యాగులు, పుస్తకాలపై ఎటువంటి బొమ్మలు లేకుండా నాణ్యమైన వస్తువులు విద్యార్థులకు అందించామని మంత్రి స్పష్టం చేశారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నవారు, అవకాశం ఉన్న వారందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పీ4 పథకంలో భాగస్వాములు కావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. అద్దంకి నియోజకవర్గంలో తన స్నేహితులు, దాతలు, సీఎస్ఆర్ నిధుల సహాయంతో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. అన్నీ ప్రభుత్వాలే చేయలేవన్న మంత్రి., పీ4 పథకం ద్వారా పేదలు, అట్టడుగు వర్గాల వారికి సహాయం చేయాలని కోరారు. టీడీపీ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. 2014 నుంచి 19 వరకు చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక వెనకబడిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలకే రోడ్లపైకి వచ్చిన వైసీపీ మూకలు నానా యాగీ చేస్తున్నారని మండి పడ్డారు. అధికారం ఉంది కదా అని అన్నీ వదిలేస్తే ప్రమాదంలో పడతామని ఆయన హెచ్చరించారు. అందుకే ప్రభుత్వం చేసే అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వైసీపీ అసత్య, విష ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్‌తో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం













# గిరిజన మహిళలను అర్ధరాత్రి అరెస్టు చేయుటం దుర్మార్గ చర్య

## గిరిజన మహిళలపై రాజకీయ కక్ష సాధింపులు మానుకోవాలి

## యానాది సంఘాల మహాకూటమి వ్యవస్థాపకులు,

## గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాపట్ల వెంకటపతి హెచ్చరిక





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 27)**

ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ రామకృష్ణాపురంలో శుక్రవారం కొందరు గిరిజన యానాది మహిళలు ఇండోసోల్ పరిశ్రమ విషయంంలో చిన్నపాటి వివాదం చోటు చేసుకున్న విషయం వాస్తవం. అయితే ఈ చిన్న వివాదాన్ని రాజకీయ పార్టీల నాయకులు వారి స్వలాభం కోసం నోరులేని నిరుపేద గిరిజన యానాది మహిళలపై క్రిమినల్ అక్రమ కేసులు 307 సెక్షన్లు విధించి అరెస్టు చేయడం ఏమమైన చర్యగా భావిస్తున్నాము. కనీసం పోలీస్ అధికారులు మహిళలు అన్న విషయం కూడా మరిచి అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడం బాధాకరం. ఇది చాలా దుర్మార్గం కూలి చేసుకుంటే గాని పూట గడవని అమాయక గిరిజన యానాది మహిళలపై అక్రమ కేసులు బనాయించడం వెనక కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నదన్న విషయం స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఇది చాలా దారుణం. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన గిరిజన యానాది మహిళలను రాజకీయంగా హింసించడం వారిపై అక్రమ కేసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అనేక సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో పేద బడుగు బలహీన వర్గాలు కలిసిమెలిసి అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల వలె కలిసిమెలిసి ఉన్న పేద బడుగు బలహీన వర్గాలను ఇండోసోల్ కంపెనీ పేరుతో అక్కడ కొందరు వివాదాల సృష్టించి గిరిజనులను భయభ్రాంతులకు గురి చేయడం బాధాకరమన్నారు. గిరిజన యానాది మహిళల పట్ల జరిగిన చిన్న వివాదాన్ని కనీసం పోలీస్ యంత్రాంగం ఎలాంటి విచారణ జరపకుండా అర్ధరాత్రి గిరిజన మహిళలను అరెస్టు చేయడం ఏమిటన్నారు. ఈ విషయంపై కరేడు గ్రామ ప్రజలు మరియు ప్రజా సంఘాలు వందల మంది పేద ప్రజలు పోలీస్ కార్యాలయానికి చేరడంతో పోలీస్ వారు 307 సెక్షన్ ను తొలగించి బెయిల్ బుల్ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసంమన్నారు. ఈ విషయం పై జిల్లా ఎస్పీ గిరిజన యానాది మహిళలకు జరిగిన అన్యాయంపై న్యాయ విచారణ జరిపి వారిని విడుదల చేసి న్యాయం చేయాలని లేనియెడల రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన ప్రజా సంఘాలను కలుపుకొని నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ నేషనల్ ఎస్టీ కమిషన్ నేషనల్ మహిళా కమిషన్ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర కమిషన్, పోలీస్ అథారిటీ కమిటీని ఆశ్రయించి యానాది సంఘాల మహా కూటమి, గిరిజన ఐక్యవేదిక యానాదుల చైతన్య వేదిక ఆధ్వర్యంలో పై అధికారులకు లికిత పూర్వకంగా వినతి పత్రాలు సమర్పించి న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యానాది సంఘాల మహాకూటమి జిల్లా కోశాధికారి కత్తి బాలకోటయ్య, యానాదులు చైతన్య వేదిక అధ్యక్షులు పొట్లూరు రవి, మీడియా ప్రతినిధి నటరాజు, కత్తి శ్రీను, సలహాదారు కత్తి రాఘవులు, కత్తి రమణయ్య, పొట్లూరు రామయ్య, పొట్లు హర్షవర్ధన్, పొట్లూరు లక్ష్మయ్య, నంబూరు రాఘవులు, యాదగిరి రమణయ్య, కత్తి వెంకయ్య, పొట్లూరు శ్రీనివాసులు, కత్తి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓణీల ఫంక్షన్ కార్యక్రమానికి హాజరైన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 27)**

కందుకూరు పట్టణం లోని తిరుమల కళ్యాణమండపంలో కాటా మధు, లావణ్య దంపతుల కుమార్తె ధన్యసాయి ఓణీల కార్యక్రమం జరగగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

కందుకూరు పట్టణం లోని తిరుమల కళ్యాణమండపంలో కాటా మధు, లావణ్య దంపతుల కుమార్తె ధన్యసాయి ఓణీల కార్యక్రమం జరగగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.



# ఆగస్ట్ 6న చుండూరు నర మేధ స్మారక సభలు జరపండి

## దళిత నేత నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)**

ఆగస్ట్ 6న చండూరు దళిత నర మేద స్మారక సభలు జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దళితులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర రావు మాట్లాడుతూ 1991 ఆగస్టు 6న గుంటూరు చుండూరులో మాల పళ్ళను చుట్టుముట్టి కాంగ్రెస్‌పార్టీకి చెందిన రెడ్డి కుల హంతకు ముఠా పదిమంది దారుణంగా నరికి చంపారన్నారు అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురు మల్లీ జనార్ధన్‌రెడ్డి హయాంలో ఇన్స్పెక్టర్ సాయిబాబా కనుసన్నల్లో మాలలను నిరాయుధలను చేసి ఇళ్లల్లో నుంచి బయటికి తరిమి నర హంతకుల్ల రెడ్ల ముఠాకు హత్యాకాండ కు పోలీసులు ప్లాన్ చేశారు అన్నారు. మాలపల్లి ని చుట్టుముట్టి పిల్లల్లో ఉన్న కత్తులు, గడ్డపారలతోటి, కత్తి పీటలు కూడా స్వాధీనం చేసుకొని చుండూరు దళిత హత్యాకాండ కి కాంగ్రెస్ నాయకుల కనుసందుల్లో మారణ హోమానికి కాకి సహకారం అందించారు అన్నారు. చుండూరులో మాలలను తరుముకుంటూ వేట కొడవళ్లతో కత్తులతో వెంటాడుతూ పది మందిని చంపి శవాలను గోతాలలో చుట్టి నరరూప రాక్షస హంతక రెడ్డి ముఠా తుంగభద్ర నదిలో పడేసారన్నారు దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చుండూరులో దళితుల శవాలను మూడు రోజులపాటు తుంగభద్రా నది నుండి బయటికి తీయలేదు అన్నారు . రాష్ట్రమంతా దళితుల ఆందోళనలతో కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల శవాలను తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం పంపించింది అన్నారు. చుండూరు మారణకాండ నేపథ్యంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపై పోలీస్ ఎమర్జెన్సీ విధించింది అన్నారు యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జి అక్రమ అరెస్టులు జరిపించింది అన్నారు చుండూరు రాకుండా నీ నిషేధించింది అన్నారు చుండూరు రైల్వే స్టేషన్ లో కూడా దళితులను దిగినీయకుండా పోలీస్ ఆంక్షలు విధించింది అన్నారు చుండూరు దళితల శవాల ఊరేగింపు సమయంలో అప్పుడు పీపుల్స్ సభ్యులు మరియు చుండూరులోనే రెడ్ల గృహాలను తగలబెట్టారన్నారు ఆ ఘటనలో మల్లారెడ్డి అని చుండూరు అంతకు ముట్ట సభ్యుడు కూడా చనిపోయారు అన్నారు. చుండూరు ఊరు నడి ఒడ్డులోనే మాలల శవాలను దళిత ఉద్యమం ఖననం చేసింది అన్నారు. చుండూరు మాలల సమాధులను రక్త క్షేత్రమని దళిత మహా నాయకుడు కత్తి పద్మారావు పేరు పెట్టారు. చుండూరు దళిత మారణకాండపై నిరసనలు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ దూరనతో రాష్ట్రమంతా రెడ్ అలర్ట్ ప్రకటించింది అన్నారు. చుండూరు బాధితుల పక్షాన నిరాహార దీక్ష చేస్తున్న శిబిరంలోని చుండూరు పల్లవీరుడు అనిల్ కుమార్ ను కాంగ్రెస్ కాకీలు కాల్చి చంపారన్నారు రాష్ట్రంలో చుండూరు దళిత విస్తరించకుండా దళిత హంతకు ముఠాకు కొమ్ము కాస్తూ కాంగ్రెస్ నాజీ నియంత పాలన చేసింది అన్నారు రాష్ట్రంలోనే కాంగ్రెస్ దళిత వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక ఫ్యూడల్ పాలనపై దేశ రాజధాని ఢిల్లీలో చుండూరు దళిత ఉద్యమం జరిగింది అన్నారు. అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కలిసి తరువాత రాష్ట్రపతిని కలవడానికి 16 మంది దళిత ఎంపీలు వెళ్తే బ్రాహ్మణుల రాష్ట్రపతి అనుమతి నిరాకరించారు చుండూరు దళిత ఉద్యమమునుండే దళితుడు రాష్ట్రపతి కావాలని నినాదం ఏర్పడి నారాయణన్ అనే దళితుడు రాష్ట్రపతిగా తదుపరి నియమించబడ్డారు అన్నారు. దేశ దళితుల వజ్రాయుధమైన ఎస్సీ ఎస్టీ ఆక్ట్ చుండూరు దళితుల ఫలితమే అని అందుకే ఈనెల 6న దళిత నర మీద మారక సభలు నిర్వహించాలని దళిత సంఘాలకు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు

# మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఆదివారం ఒంగోలులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, పామూరు రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాగుంట వెంకటేష్‌ను ఉద్దేశించి వెంకీ ఎలా ఉన్నావ్... మన పాలన ఎలా ఉంది అనే దానిపై చర్చించారు. వెంకటేష్ జవాబు ఇస్తూ కూటమి ప్రభుత్వ పాలనలో ఒంగోలు పార్లమెంట్ అద్భుతమైన రీతిలో అభివృద్ధి చెందిందన్నారు. అలాగే మా కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాలనలో సర్వతోముఖాభివృద్ధిగా ముందుకు సాగుతుందని బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా ప్రముఖులు, ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.



# అలీనా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 27)**

పామూరు పట్టణ ముస్లిం మైనారిటీ నాయకులు, టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త షేక్ షంషూర్ మనుమరాలు (కుమార్తె బిడ్డ) అలీన జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పలువురు పట్టణ ప్రముఖులు, రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపారులు, కుటుంబ సభ్యులు బంధువులు




హాజరయ్యారు. ఈ సందర్భంగా పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ అలీన జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్, సయ్యద్ హనీఫ్, నీరు కట్టు నాయబ్ రసూల్, షేక్ కాజా రహమతుల్లా, గరికపాటి వెంకట్రావు, ఈనాడు హాజీ, ఇస్మాయిల్, బత్తుల నాగేశ్వరరావు, పత్తు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు

## వసంత ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)

ఒంగోలు నగరంలోని గాంధీ పార్క్ నందు వసంత ఫుడ్ కోర్ట్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ముందుగా ఫుడ్ కోర్ట్ ఓనర్స్ స్వర్ణ సురేంద్ర బాబు, సతీమణి విష్ణు ప్రియ ఎమ్మెల్యే ఎంపీకి స్వాగతం పలికారు మాట్లాడుతూ ఫుడ్ కోర్ట్ దినదిన అభివృద్ధి జరగాలని అన్నారు. స్వర్ణ సురేంద్ర బాబు మాట్లాడుతూ వాకర్స్ కి, అలాగే పార్కు వచ్చే ప్రజలకి హెల్దీ కరమైన ఫుడ్ ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, దాయినేని ధర్మ, కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ, వేమూరి బుజ్జి, శాండిల్య, అయినాబత్తిన ఘన శ్యామ్ ,తాతా ప్రసాద్, కోలా ప్రభాకర్, పసుపులేటి శ్రీను, బెల్లం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సుబ్బారెడ్డికి ఘన నివాళి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 27)

శనివారం రాత్రి అనారోగ్య కారణంగా అకాల మరణం చెందిన కందుకూరు మాజీ ఏఎంసీ డైరెక్టర్ మల్లవరపు సుబ్బారెడ్డి మృతదేహానికి ఘనమైన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి సుబ్బారెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గతంలో కరేడు గ్రామంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సమయంలో కరేడు చివరి ప్రాంతాలకు కూడా విద్యుత్తును తీసుకుని వచ్చి కరేడు ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. వారితో పాటు గ్రామ కన్వీనర్ దగ్గుమాటి సీతారామిరెడ్డి, పీతా రామకృష్ణ, కరేటి కోటేశ్వరరావు, నివాళులర్పించారు.

## వైయస్ జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన ఖరారు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 27)

ఈ నెల 31 వ తేదీ గురువారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరు చెముడుగుంట జిల్లా సెంట్రల్ జైలు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారని శాసనమండలి సభ్యులు, నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్, వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అక్కడి నుంచి నెల్లూరు సెంట్రల్ జైల్లో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డితో జగన్మోహన్‌రెడ్డి ములాఖత్ అయ్యి వారిని పరామర్శిస్తారు. అనంతరం అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసానికి చేరుకొని వారిని పరామర్శిస్తారు. అనంతరం హెలిపాడ్‌కు తిరిగి చేరుకొని తాడేపల్లి బయలుదేరి వెళ్తారు అని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శం కేరళ బృందం ప్రశంస







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)

ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై లోతైన అవగాహన, శిక్షణ కోసం కేరళ రాష్ట్రం నుండి వచ్చిన 34 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి బృందం ప్రకాశం జిల్లాలో ఆదివారం పర్యటించి, ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బృందం సందర్శించింది. ఇక్కడి రైతులు అనుసరిస్తున్న వినూత్న పద్ధతులను ఎంతగానో ప్రశంసించింది. కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన్ కేంద్రాల నిపుణులు, రైతు మెంటార్ ట్రైనర్లతో కూడిన ఈ బృందం జూలై 26 నుండి 29 వరకు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తోంది. ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా డీపీఎం సుభాషిణి నేతృత్వంలో కేరళ బృందం ప్రకాశం జిల్లాలోని పలు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది. ముందుగా మద్దిపాడు మండలం, దొడ్డవరం గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు పొలాన్ని పరిశీలించారు. రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో 20 రకాల పంటల వైవిధ్యంతో సాగు చేస్తున్న విధానాలను వారు క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ప్రకృతి వ్యవసాయంలో కీలకమైన తొమ్మిది సార్వత్రిక సూత్రాలను రైతు ఎలా అనుసరిస్తున్నారో, పంటల ఎంపికలో ఆయన అనుసరించిన పద్ధతి ని బృందం సభ్యులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. పంటల వైవిధ్యాన్ని, దాని ద్వారా సాధిస్తున్న విజయాలను బృందం ఎంతగానో మెచ్చుకుంది. మస్తాన్ వ్యవసాయ నమూనాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆ తర్వాత, కొత్తపట్నం మండలం, పాదార్తి గ్రామంలో రైతు మస్తాన్ సాగు చేస్తున్న ఏ గ్రేడ్ వేరుశెనగ పంటను కేరళ బృందం వీక్షించింది. మస్తాన్ అనుసరిస్తున్న అంతర పంటలు, సరిహద్దు పంటల ప్రయోజనాలను బృందం తెలుసుకుంది. వీటి ద్వారా అదనపు ఆదాయాన్ని ఎలా పొందుతున్నారో రైతు వివరించారు. పలు పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం సాధ్యమవుతుందని, ఈ లాభదాయకమైన విధానాన్ని ప్రతి రైతు పాటించవలసిన అవసరం ఉందని కేరళ బృందం అభిప్రాయపడింది. రైతు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ మోడల్‌ను చూసిన కేరళ బృందం రైతు ను అభినదించారు. ఆయన ప్రయత్నం ఇతర రైతులకు స్ఫూర్తినిచ్చే విధంగా ఉందని వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు, ఇక్కడి రైతుల కృషి తమకు ఎంతగానో స్ఫూర్తినిచ్చాయని కేరళ బృందం సభ్యులు తెలిపారు. ఈ పర్యటన ద్వారా తాము ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నామని, వీటిని కేరళలోని రైతులకు కూడా తెలియజేసి, ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం హార్టికల్చర్ పంటలలో పీఎండీఎస్ విధానాన్ని అనుసరిస్తున్న కొత్తపట్నం మండలానికి చెందిన రైతు కాటా సురేంద్ర పొలాన్ని బృందం సందర్శించింది. ఆయన పొలంలో వానపాముల వృద్ధి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా తీసుకుంటున్న శ్రద్ధను బృందం ప్రశంసించింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో నేల జీవవైవిధ్యం నిర్వహణలో ఈ విధానం ఎంతగానో సహకరిస్తుందనే విషయం వారికి అవగాహన ఏర్పడింది. అనంతరం కొత్తపట్నం గ్రామానికి చెందిన మల్లేశ్వరి బయో-రిసోర్స్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ ఘన జీవామృతం తయారీ ప్రక్రియ, విత్తన శుద్ధి చర్యలపై ప్రాక్టికల్ డెమోను ప్రత్యక్షంగా చూశారు. శిక్షణలో భాగంగా వీటికి సంబంధించిన వివరాలను బృందం లోతుగా గ్రహించింది. ఈ ఫీల్డ్ విజిట్ కార్యక్రమంలో కేరళ బృందంతో పాటు రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి.వి. రాయుడు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# రాజేష్ చిన్న పిల్లల హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి డోలా, ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 27)

కందుకూరు పట్టణం లోని పామూరు బస్టాండ్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన రాజేష్ చిన్నపిల్లల హాస్పిటల్ ను ఆదివారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ఆసుపత్రి ప్రారంభానికి విచ్చేసిన మంత్రి మరియు ఎమ్మెల్యే గారికి నిర్వాహకులు రాజేష్ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నపిల్లలకు మంచి వైద్య సేవలు అందించాలని, ప్రజల అభిమానం పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి గారితో కలిసి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, మీ సేవలు ప్రజలకు ఉపయోగపడాలని ఆశిస్తున్నా అని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కోరుకొండ అంజిబాబు, మట్టిగుంట శ్రీనివాసరావు, షేక్ రఫీ, గోచిపాతల మోషే, నాదెళ్ల వెంకటరమణయ్య, అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, ద్రాక్షాయిని మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.









# ఉచిత వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 27)
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఒంగోలు వెంకటరమణ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా వైద్యులకు మండల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో శాలువాలతో సత్కరించారు. ఈ మెగా వైద్య శిబిరంలో మొత్తం 376 మందికి వివిధ వ్యాధులు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించగా కంటికి సంబంధించి 110 మందికి, మెదడు వెన్నపూస కి సంబంధించి 150 మందికి, ఊపిరితిత్తుల వ్యాధికి సంబంధించి 56 మందికి, గుండెకి సంబంధించి 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో కంటికి సంబంధించి 32 మందికి కంటి చికిత్స కోసం హాస్పిటల్ కు రెఫర్ చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యేశ్వరి, వరుణ్ మిత్ర, జావేద్ అహ్మద్, సుధాకర్ మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మండల నాయకులు మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళి మోహన్, పల్లపోతు రమేష్ బాబు, మన్యం రమణయ్య, దాసరి కృష్ణ, రాఘవరెడ్డి, రమణారెడ్డి, ఉన్నం శ్రీనివాసులు, చల్లా శ్రీనివాసులు, మధు బాబు నరేంద్ర వెంకటేశ్వర్లు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, మండల మహిళా అధ్యక్షురాలు మౌనిక, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.









# భీమవరంలో సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచితం మెగా వైద్య శిబిరం

## డాక్టర్ ఉప్పిరెట్ల రాజేష్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 27)
మండల పరిధిలోని భీమవరం గ్రామంలో ఆదివారం ఉలవపాడు మా సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ రాజేష్ ఉప్పిరెట్ల (జనరల్, డయాబెటిక్ ,ఎమర్జెన్సీ వైద్య నిపుణులు), డాక్టర్ సుస్మిత జోరపల్లి (కాన్పులు, గర్భకోశ వ్యాధి నిపుణులు) పాల్గొని 90 మందికి పైగా రోగుల సమస్యలకు తగిన సలహాలు, సూచనలు అందచేసారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు, ప్రెగ్నెన్సి డాప్లర్ స్కాన్స్ ఉచితంగా నిర్వహించి వారికి తగిన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు భీమవరం గ్రామ ప్రజలకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ విధంగానే ప్రతి నెలలో రెండు సార్లు మన ఉలవపాడు మండల మారుమూల గ్రామాల నందు మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని డాక్టర్ ఉప్పిరెట్ల రాజేష్ తెలియజేశారు.







# హామీని నెరవేర్చే దిశగా జేసీ గోపాలకృష్ణ అడుగులు

## దత్తత తీసుకున్న మరియమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

## ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు సాయం చేస్తానని భరోసా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)
పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకం పీ4 అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ముఖ్యమంత్రి ఆశయ సాధనలో భాగంగా వ్యక్తిగతంగా తాను కూడా పేదలకు అండగా నిలుస్తాను అంటూ జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ముందుకు వచ్చి ఇటీవల మద్దిపాడు మండలం, మల్లవరం గ్రామంలోని దళితురాలైన గొల్లపాటి మరియమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకుని మల్లవరం గ్రామాన్ని సందర్శించి ఆ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో కూర్చుని ప్రత్యేకంగా వారితో మాట్లాడి వారి ఇబ్బందులు, అవసరాలు తెలుసుకున్నారు. తన భర్త చనిపోయారని, కుమార్తె , కుమారుడు ఉన్నారని, కూలి పనులు చేసుకునే తమకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నట్లు మరియమ్మ ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కు వివరించారు. వారి కుటుంబ పరిస్థితిని, ఆర్థిక స్థితిని అడిగి తెలుసుకున్న జాయింట్ కలెక్టర్... వారసత్వంగా వచ్చిన స్థలంలో కట్టుకోవడానికి తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే ఇచ్చిన హామీను నెరవేరుస్తూ ఆదివారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల మల్లవరం గ్రామాన్ని సందర్శించి మరియమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు సహాయం కూడా చేస్తానని చెప్పారు. పేదరికం నుంచి మరియమ్మ కుటుంబం బయటపడేలా అవసరమైన సహాయం చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ జ్యోతి, గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



# పొదిలిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 27)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని బూత్ నెంబర్ 226 నందు సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలక కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ కరిమున్, బూత్ కన్వీనర్ మస్తాన్, బూత్ అధ్యక్షుడు ఖాసిం, 10వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు సుబ్బయ్య, కాలేష, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

## ముగ్గురు లబ్ధిదారులకు 1,08,422ల చెక్కుల పంపిణీ




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 27)

కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.1,08,422ల గల 3 చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంత పెద్ద మొత్తంలో నైనా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంకొల్లు కోటేశ్వరమ్మ రూ.41136 లు, పోలవరపు శీను రూ.21,500లు, కారసాల సరోజనమ్మ రూ.45,786లు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఆరోగ్య విషయంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, మోతుకూరి పర్వతాలు, బోయపాటి వెంకటేశ్వర్లు, బోయళ్ళ కొండనాయుడు, ముళ్లపాటి మహేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 27)

మద్దిపాడు మండలం లింగంగుంట గ్రామంలో ఆదివారం సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ పాల్గొన్ని క్రిస్టియన్ పాలెంలో సీసీ రోడ్డును ప్రారంభించారు.



అనంతరం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి అడిగితెలుసుకున్నారు. నల్లూరి నరసింహారావు పి4 కింద బంగారు కుటుంబంలో భాగంగా తల్లి తండ్రి లేని అంబటి అఖిలని దత్తత్తు తీసుకొని వారికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మన్నం కృష్ణ, మండల సెక్రటరీ మందపల్లి, మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), వెంకటస్వామి, నల్లూరి నరసింహారావు, పాలేపు చందు, సుధాకర్, దమ్ము లక్ష్మి నారాయణ, ప్రసన్న కుమార్, సురేష్, దాసరి రమేష్, గోరంట్ల చిరంజీవి, జనసేన అరేం వెంకటేశ్వర్లు, గట్టినేని అయ్యన్న, దుగ్గినేని నరసింహారావు, మొనపాటి రామకృష్ణ, గడ్డం రవి, మండవ గోపి, జయంత్ బాబు, సురేష్, ముల్లూరి మురళి, ప్రభాకర్, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# స్మార్ట్ మీటర్లు బిగించవద్దు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)

కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆదేశంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం భాగంగా ఆదానిక్ కంపెనీకు స్మార్ట్ మీటర్లు బిగింపు అనుమతించారు. స్థానిక ఒంగోలులో ప్రజా సంఘాల ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు బిగించవద్దు ప్రూఫ్ ఛార్జీలు ప్రజలపై విద్యుత్ ద్వారాలు విద్యుత్ బారాలు విద్యుత్ బారాళ్ళు ఆపాలని కరపత్రం ఇంటింటి కెప్టెన్ ప్రచార క్యాంప చేయడం జరుగుతోంది.. గాంధీనగర్ జెడ్పీ కాలనీ ఆర్టీసీ కాలనీ శివప్రసాద్ కాలనీ కొత్తడంకా మిలటరీ కాలనీ యానా సంఘం వడ్డివనుకుంట వివిధ ప్రాంతాల్లో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రం ప్రచార క్యాంపెను చేయటం జరిగింది ఈరోజు గాంధీనగర్ లో స్మార్ట్ మీటర్లు గూడెం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు రాంబాబు ఏఐటిసి నాయకులు కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు భారాలను ప్రజలపై తగ్గిస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్వయంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు ఇళ్ళకి వ్యవసాయానికి వినియోగదారులకి బిగిచ్చే క్రమంలో వాటిని పగలకొట్టండి వారిపై కేసులు పెట్టండి మేము మీకు మద్దతుగా ఉంటామని తెలియజేశారు ఈరోజు అధికారంలోకి కూటమి ప్రభుత్వం ప్రధానంగా తెలుగుదేశ ప్రభుత్వం వచ్చిన తర్వాత అదాని స్మార్ట్ మీటర్లు బిగించడానికి కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం చేస్తా ఉంది ఈ విధానాన్ని ప్రజలు తెలియజేయడం కోసము ప్రజా సంఘాల ఐక్యవేదిక సందర్భంగా ప్రజల్ని ఇంటింటికీ కరపత్రాలు మరియు విద్యుత్ ట్రూప్ చార్జీలపై ప్రజలకు చైతన్యం కల్పించే ఈ విధానాన్ని మార్చుకోకపోతే భవిష్యత్తులో ప్రజలు కలుపుకొని పోరాటాలని చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాస్‌రావు, ఐఎఫ్‌టియు నాయకులు రాజశేఖర్, ఏఐఎఫ్టియు ఎం ఎస్ సాయి మాట్లాడుతూ స్మార్ట్ మీటరుతో ప్రజలపై అదనపు ద్వారాలు మోస్తూ ప్రజలు సొమ్మును కొల్లగొట్టి అదానికి ఏర్పాటు చేసే పద్ధతిలో ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరు ఇస్తున్నారు. ఈరోజు వేల రూపాయలు కొనుగోలు చేసి స్మార్ట్ మీటర్లను పేర్లు పెట్టి భవిష్యత్తులో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారాలతో పాటు రీఛార్జి చేసుకోకపోయినా నేపథ్యంలో ఏ టైం అయినా కరెంటు కోత పడుతుంది తెలియలేని పరిస్థితి. ఈరోజు విద్యుత్తు కనీసం సౌకర్యం ప్రజలకి కీలకమైన అంశము దీన్ని కార్పొరేట్ సంస్థలు ఆదానికి అప్పజెప్పడానికి ప్రజల ఆస్తులు ప్రజల సంపదను ప్రజలను కొల్లగొట్టే విధానాన్ని ఆదానికి అప్పజెప్తాన్ని సరైన పద్ధతి కాదని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మీరు చెప్పిన మాటలు ప్రజలకు అమలు చేయాలని లేని ప్రజలకు శుభ పరిపాలనని ప్రజల దగ్గరకు వస్తా ఉన్నారు ప్రజల్ని చైతన్యం పరిచి స్థానిక ఎమ్మెల్యేలను, మంత్రుల్ని అడ్డగిస్తామని ఇది ప్రజా పోరాటానికి కాకముందే స్మార్ట్ మీటర్లు ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి మహేష్, నగర నాయకులు దామా శ్రీనివాసులు, సిహెచ్ చిరంజీవి, తంబి శ్రీనివాసులు, ధారా వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకులు ఎస్కే పేరు, హరికృష్ణ, టీ దాసు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి, నాయకులు ఆనంద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భ్రమర టౌన్ షిప్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)

ఒంగోలులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భ్రమర టౌన్ షిప్స్ కార్యాలయాన్ని స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీ భ్రమర టౌన్ షిప్స్ అధినేత రామచంద్రరావు ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో అనేక కన్స్ట్రక్షన్లు చేపట్టి కస్టమర్ల మన్ననలు పొందారన్నారు. ఒంగోలులో మూడు పెద్ద లే అవుట్లు కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. శ్రీ భ్రమర టౌన్ షిప్స్ లే అవుట్లు ల్యాండ్ కన్వర్షన్ చేసుకున్న తర్వాతనే పకడ్బందిగా కన్స్ట్రక్షన్ చేస్తారన్నారు. కస్టమర్లు కూడా సంతోషంగా ఉండేలా నిర్మాణాలు చేపడతారన్నారు. భవిషత్ లో మరింత వృద్ధి చెందాలన్నారు. శ్రీ భ్రమర టౌన్ షిప్స్ అధినేత రామచంద్రరావు మాట్లాడుతూ 2015 లో గుంటూరు కేంద్రంగా శ్రీ భ్రమర టౌన్ షిప్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. స్వల్ప కాలంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాల్లో పది కేంద్రాల్లో ప్రాజెక్టులు చేసినట్లు వివరించారు. మొదటి నుండి శ్రీ భ్రమర టౌన్ షిప్స్ అప్రూవల్ ప్రాజెక్టులు మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కస్టమర్లకు మంచి రిటర్న్స్ వచ్చాయన్నారు. ప్రకాశం జిల్లా కేంద్ర కార్యాలయాన్ని ఒంగోలులో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు2 ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొన్నారు.






On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com